# శ్రీవాసవి మాత జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది...

- **రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్**
- **సికింద్రాబాద్ లో వైభవంగా వాసవి మాత జయంతి**

**సికింద్రాబాద్,ఏప్రిల్ 26 (ప్రజాస్వరం):**



లోక కళ్యాణార్థం శ్రీ వాసవి మాత జయంతిని ప్రజా పాలన ప్రభుత్వం మొదటిసారిగా అధికారికంగా నిర్వహిస్తోందని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవున్ని కోరుకున్నామని రాష్ట్ర రవాణా శాఖ,జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సికింద్రాబాద్ ఆవులమందలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారి జయంతి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. రెండో రోజైన ఆదివారం భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు, పారాయణాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత, పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక అర్చనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు నిరాటంకంగా కొనసాగాలని అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కల్వ సుజాత మాట్లాడుతూ, ఆర్యవైశ్యుల అభ్యర్థన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాసవి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే ఆలయాల నిర్వహణపై సానుకూల నిర్ణయాలు తీసుకున్నారని ఆమె గుర్తు చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు చందా బాలేందర్, తమ్మి వెంకటేష్, మనుసాని శరత్ కుమార్‌తో పాటు వివిధ ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నిరాశ్రయులకు అండగా 'స్కై ఫౌండేషన్

**సికింద్రాబాద్, ఏప్రిల్ 26 (ప్రజాస్వరం):**

నగరంలోని నిరాశ్రయులు, అనాథల ఆకలి తీర్చేందుకు స్కై ఫౌండేషన్ తన వంతు సాయం అందిస్తోంది. ఇందులో భాగంగా ఆదివారం నగరంలోని పలు ప్రాంతాల్లో 299వ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా ఎండ తీవ్రతతో ఇబ్బంది పడుతూ రోడ్ల పక్కన, ఫుట్‌పాత్‌లపై జీవనం సాగిస్తున్న నిరుపేదలను, సంచార జాతుల వారిని గుర్తించి వారికి ఫౌండేషన్ ప్రతినిధులు ఆహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ వై. సంజీవ కుమార్ మాట్లాడుతూ... సేవా దృక్పథంతో గత కొంతకాలంగా ఈ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. ఆకలితో ఉన్న వారికి భోజనం అందించడం ద్వారా లభించే తృప్తి అమూల్యమైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పావని.ఓ తో పాటు సంస్థకు చెందిన పలువురు సభ్యులు పాల్గొన్నారు. స్కై ఫౌండేషన్ చేస్తున్న ఈ సామాజిక సేవా కార్యక్రమాన్ని పలువురు అభినందిస్తున్నారు.



# మల్లాపూర్‌లో జావేద్ హబీబ్ సందడి

- **నూతన సెలూన్ ప్రారంభం**

**సికింద్రాబాద్, ఏప్రిల్ 26 (ప్రజాస్వరం):**

ప్రముఖ హెయిర్ స్టైలిస్ట్, దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన జావేద్ హబీబ్ ఆదివారం మల్లాపూర్‌లో సందడి చేశారు. సికింద్రాబాద్ మల్లాపూర్ డివిజన్‌లోని న్యూ నర్సింహ నగర్, వి.ఎన్.ఆర్. గార్డెన్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన 'జావేద్ హబీబ్స్ హెయిర్ అండ్ బ్యూటీ ఫ్యామిలీ సెలూన్'ను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలిసి ఆయన ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల మాస్టర్ ఫ్రాంచైజ్ నిర్వాహకులు తేజ దేవిశెట్టి మాట్లాడుతూ... భారతదేశంలోని 29 రాష్ట్రాల్లో, 130కి పైగా నగరాల్లో తమ బ్రాండ్ విస్తరించి ఉందని తెలిపారు. తెలంగాణలో ఇది తమ 102వ సెలూన్ అని వివరించారు. మల్లాపూర్ ఫ్రాంచైజ్ నిర్వాహకులు భాగ్యవతి, మల్లేషం మాట్లాడుతూ, ఈ సెలూన్ కేవలం బాహ్య సౌందర్యం కోసమే కాకుండా, కస్టమర్ల జీవన దృక్పథంలో సానుకూల మార్పు తీసుకురావడానికి కృషి చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ అంతర్గత సౌందర్యాన్ని అనుభూతి చెందాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ఒకటి సీజ్ చేశారు...మిగిలిన రెండు వదిలేశారు..

- **ఇండ్ల మధ్యే ఇనుప బోల్టుల తయారీ పరిశ్రమలు**
- **వాయు,ధ్వని కాలుష్యంతో స్థానికుల ఇబ్బందుల**

**సికింద్రాబాద్,ఏప్రిల్ 26 (ప్రజాస్వరం):**

జీహెచ్ఎమ్సీ కవాడిగూడ సర్కిల్ 40 పరిధిలోని బన్సీలాల్ పేట డివిజన్ అరుణ్ జ్యోతి కాలనీలో అక్రమంగా నడుస్తున్న ఇనుప బోల్టు తయారీ కేంద్రాల కారణంగా స్థానిక జనాలు నానా నరకయాతనలు పడుతున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో స్థానికులు పలువురు హైకోర్టుకు వెళ్ళారు. కోర్టు తీర్పు ప్రకారం ఇటీవల క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన జీహెచ్ఎమ్సీ అధికారులు కాలనీలోని రెండు పరిశ్రమల ట్రేడ్ లైసెన్స్ లను రద్దు చేశారు. ఆ తర్వాత ఒక పరిశ్రమకు సీజ్ కూడ వేయగా, ప్రస్తుతం మిగిలిన మరో రెండు బోల్టు తయారీ పరిశ్రములు ( (1) ఇంటినెం: 6-6-269/66, (2),ఇ.నెం: 6-6-269/67 ) ఇంకా అలానే ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఈ రెండు పరిశ్రమలను కూడ సీజ్ చేసి, వీటిని ఇక్కడి నుంచి శాశ్వతంగా మరోచోటికి తరలించాలని స్థానికులు ఉన్నతాధికారులను కోరుతున్నారు.



# బేగంపేట డివిజన్‌లో కలుషిత నీటి సరఫరా..

- **అధికారులతో కలిసి కాంగ్రెస్ నేతల పరిశీలన**

**సికింద్రాబాద్,ఏప్రిల్ 26 (ప్రజాస్వరం):**

బేగంపేట డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న ఓల్డ్ కస్టమ్ బస్తీలో గత నెల రోజులుగా కలుషిత నీరు సరఫరా అవుతోందంటూ స్థానికుల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో స్పందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులతో కలిసి ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన నేతలు, అక్కడ జరుగుతున్న సి.సి. రోడ్డు పనులను కూడా పరిశీలించారు.కలుషిత నీటి సమస్య వల్ల బస్తీ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులు,నేతలు స్వయంగా చూశారు. ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న ఈ సమస్యను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా, వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను కాంగ్రెస్ నాయకులు కోరారు. జలమండలి డీజీఎం ఆశిష్, మేనేజర్ ఝాన్సీ, జీహెచ్ఎంసీ ఏఈ గణేష్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు మునీర్ ఖాన్, నసీరుద్దీన్ అడ్డూ, హనీఫ్ ఖాన్, జమీర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి రూ.10 వేల రూపాయలు బియ్యం అందజేసిన సర్పంచ్ సొప్పరి పుష్ప తానేషా

**ప్రజాస్వరం గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవపూర్ మండలం కొండాపూర్ గ్రామ పంచాయతి మల్టీ పర్పస్ వర్కర్ ఎల్మ రఘుపతి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ సొప్పరి పుష్ప తనేషా మృతుని కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యంతో ఉండాలని తెలిపారు. మృతుని కుటుంబానికి ఖర్చులకు నిమిత్తం రూ.10 వేల రూపాయలు 50 కేజీ ల బియ్యం అందజేశారు. ఆయన వెంట గ్రామ ఉపసర్పంచ్ తిగుల్ల జహంగీర్ గారు,గ్రామ పెద్దలు వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.





# మృతుని కుటుంబానికి రూ. 5,000 వేలు బి యన్ ఆర్ కే జిల్లా అధ్యక్షులు నర్ర బిక్షపతి ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాస్వరం గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవపూర్ మండలం పీర్లపల్లి గ్రామంలో బి యన్ ఆర్ కె కార్మికుడు దేవి లాలయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బి యన్ ఆర్ కే సంఘం జిల్లా అధ్యక్షులు నర్ర బిక్షపతి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనో ధైర్యంతో ఉండాలని అన్నారు. ఆయన వెంట పీర్లపల్లి బి యన్ ఆర్ కే అధ్యక్షులు శ్రీపతి మల్లేశం ఉపాధ్యాక్షులు బరెంకాల మల్లేశం ప్రధాన కార్యదర్శి నూనె కనకయ్య ప్రచార కార్యదర్శి ఎర్ర మధు కోశాధికారి ఎర్ర నర్సింలు తదితరులు ఉన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల పండుగలో పాల్గొన్న సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్



**ప్రజాస్వరం గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ పదవ వార్షికోత్సవం సందర్భంగా మూడు రోజుల పాటుగా జరుగు శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం లో భాగంగా మొదటి రోజు బోనాలు మొదటగా గ్రామంలోని గ్రామ దేవతలకు బోనాలు సమీర్పించారు. బోనాలలో భాగంగా గ్రామ సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కుల దైవమైన మా గౌడ కులస్తుల ఇలా వేలుపు శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ శ్రీ రేణుక ఎల్లమ్మ చల్లని చూపు అందరి పై ఉండాలని పిల్ల పాప గొడ్డు గోదా పాడిపంటలు సమృద్ధిగా పండాలని అందరిని దీవించాలని అష్టయురోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అన్నారు. అదేవిధంగా భక్తులు శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణంలో పాల్గొనాలని పేర్కొన్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502036. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502036,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2007/18184, CELL : 8008609999